www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక
గురువారం
21 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## లాభాల బాటలో దేశీయ సూచీలు

గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారంలో మాత్రం లాభాల జోష్‌లో సాగుతున్నాయి. జీఎస్టీలో సంస్కరణలు, భారత్‌పై ఆంక్షల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కాస్తా నెమ్మదించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారంలో మాత్రం లాభాల జోష్‌లో సాగుతున్నాయి. జీఎస్టీలో సంస్కరణలు, భారత్‌పై ఆంక్షల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కాస్తా నెమ్మదించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. అంతర్జాతీయంగా సానుకూలాంశాలు కూడా కలిసి రావడంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా రెండో లాభాలను ఆర్జించాయి. సోమవారం ముగింపు (81, 273)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు లాభపడి 81,755 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 370 పాయింట్ల లాభంతో 81, 644 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 103 పాయింట్ల లాభంతో 24, 980 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో మదర్సన్, ఐఐఎఫ్ఎల్, పేటీఎమ్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, బంధన్ బ్యాంక్ షేర్లు లాభాలను ఆర్జించాయి. భారత్ డైనమిక్స్, కల్యాణ్ జువెల్లర్స్, సోలార్ ఇండస్ట్రీస్, క్యామ్స్, రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 551 పాయింట్లు లాభపడింది.

# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్

- భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు..!
- రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ
- ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది
- డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది.
- అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. 2025-2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు - మిగతా3లో



## లోక్‌సభ ముందుకు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు

- కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్
- ఆన్‌లైన్ గేమ్స్, ఈ-స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లు
- నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా



## నేను అరెస్టయితే పదవికి రాజీనామా చేశా

- 30 రోజులు జైల్లో ఉంటే పదవి రద్దుపై అమిత్‌షా
- క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేలా బిల్లు
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రతిపక్షాల వ్యతిరేకత



## లోక్‌సభ ముందుకు కీలక బిల్లు.. శశిథరూర్ కాంగ్రెస్ వ్యతిరేక బాణీ

- కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపై కూడా ఆయన పార్టీ అధిష్టానానికి భిన్నంగా వ్యాఖ్యలు
- 'ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన విషయం
- ఇందులో నాకు ఎలాంటి తప్పు కన్పించడం లేదు



## కాళేశ్వరం కమిషన్‌పై 21న తెలంగాణ హైకోర్టులో విచారణ

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి - మిగతా3లో

## దిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి!

'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడి

## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు

- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారు
- "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ-షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు
- నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది
- తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు



## 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి

- ఐరాస వేదికగా పాకిస్థాన్‌పై భారత్ ఫైర్
- మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉంది
- అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- '1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు





## మేడారం జాతర.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

- మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు
- వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతర ఎన్నడూ లేని రీతిలో వైభవోపేతంగా జరగనుందని అధికారులు వెల్లడి



## ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

- రైతులను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే
- ఎన్నడూ కాంగ్రెస్‌ది సానుకూలమైన చరిత్ర కాదు..
- కాంగ్రెస్ ప్రభుత్వం రాంగనే పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎందుకు వచ్చింది ?
- నాయకుడికే వ్యవసాయంపై అవగాహన లేదు
- సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది..
- రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు..
- 51సార్లు ఢిల్లీకి వెళ్లినా 51 బస్తాలు మంజూరు చేయలే..
- ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ వెనుక కాంగ్రెస్ వాళ్లే ఉన్నారని అనుమానాలున్నయ్ : కేటీఆర్

# దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

- అప్పుడు హైటెక్ సిటీపై అవహేళన..
- ఇప్పుడు మూసి ప్రక్షాళనపై విమర్శలు: రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం
- రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం
- ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తు న్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. - మిగతా3లో

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు



# కేంద్రంలోని...బిజెపి ప్రభుత్వ కుట్రలను యువత బహిర్గతం చేయాలి

**దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ఇందిరా, రాజీవ్ గాంధీలు**

**రక్షణరంగ బలోపేతం, ఐటీ, కంప్యూటరీకరణ, నూతన సంస్కరణల ఆద్యుడు రాజీవుడు**

**– రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి**



**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 20 గజ్వేల్** ప్రపంచ దేశాల్లో భారత్ ను తలెత్తుకునేలా చేసిన దివంగత రాజీవ్, ఇందిరా గాంధీల చరిత్రను కేంద్రంలోని బిజెపి సర్కార్ కనుమరుగు చేసే కుట్ర చేస్తున్నట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్ లో నిర్వహించిన దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మాజీ సర్పంచ్ సుకెందర్ రెడ్డి తో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నేరుగా రోజ్ గార్ నిధులు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 32 శాతం రిజర్వేషన్, 21 ఏళ్లకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం తదితర ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆయన అందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకున్న యువత నేడు ప్రపంచ దేశాల్లో సత్తా చాటుతున్నట్లు తెలిపారు. ఐటీ మరియు సాంకేతిక రంగాలకు పెద్దపీట వేసిన దివంగత రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేశారు. ఆయన అందించిన కృషి, సేవల ఫలితంగానే నేడు దేశం అగ్రరాజ్యాలకు దీటుగా భారత్ రూపుదిద్దుకున్నట్లు చెప్పారు. అయితే దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబాన్ని కించపరుస్తూ పదవుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా కొత్త కొత్త కుట్రలు పన్నుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎలాంటి సంబంధం లేని బిజెపి నేడు దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాల పేరిట విడదీస్తూ చిచ్చు పెడుతున్నట్లు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు అభివృద్ధి, పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. కాగా రైతుల అవసరాలకు అనుగుణంగా కేంద్ర యూరియా కేటాయించాల్సింది పోయి రాజకీయం చేస్తుండగా, వారికి కనువిప్పు కలిగే విధంగా పార్లమెంట్ వద్ద రాష్ట్ర ఎంపీలు మెరుపు సమ్మె నిర్వహించి 50 వేల టన్నుల యూరియాను రాష్ట్రానికి సాధించినట్లు పేర్కొన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి యువత తగిన బుద్ధి చెప్పే విధంగా దివంగత రాజీవ్ గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కంప్యూటరీకరణ, టెలి కమ్యూనికేషన్ వ్యవస్థ, విమానయానం, రక్షణ రంగానికి ప్రాధాన్యత, జాతీయ విద్యావిధానం తదితర సాధించిన ఘనత దివంగత రాజీవుడికే దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, యాదగిరి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, నాయకులు నక్క రేగొండ గౌడ్, అజ్గర్, గడిపల్లి శ్రీను, కొండల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, డప్పు గణేష్, జూపల్లి లక్ష్మణ్, శివూలు, ప్రేం, సుకం సురేష్, నరేష్ గౌడ్, సమీర్, ఆఫ్రోజ్, హస్సన్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం** శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్, హనంకొండ డాక్టర్ సంధ్యారాణి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది శ్రీరాములపల్లి గ్రామ ప్రజలు దాదాపు 80మందికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరాబర్ వీరన్న మరియు బాలవికాస మేనేజర్ పబ్బు సులోచన రాములు ప్రశాంత్ రామారావు కళ్యాణ్ గ్రామ ప్రజలు మానస రమేష్ వసంత శ్రీనివాస్ పాల్గొనడం జరిగినది

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం**



ఇల్లంతకుంట మండలం చిన్నకోమటిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీ స్పందించని గ్రామపంచాయతీ అధికారులు మరియు మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకుండా గత నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీటిని నెలపాలు చేస్తున్న అధికారులు వర్షాకాల సమయమున గ్రామ ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండకపోవడం చాలా బాధాకరం పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్ గారికి పలుమార్లు వివరించిన పట్టించుకోని దుస్థితి ఇకనైనా అధికారులు స్పందించి ఆ లీకేజీ మరమ్మత్తులు చేపిస్తారని ఎదురు చూస్తున్న గ్రామ ప్రజలు

# ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

**పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది**





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లందకుంట మండలం** . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారు., టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.
రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమలో:- ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి కనుమల్ల సంపత్ వంగ రామకృష్ణ గొడిశాల పరమేశ్వర్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి గంగారం మహేష్ పెద్ది శివకుమార్ గొడుగు మానస మీసా రాజయ్య భోగం సాయిరాం తోడేటి కిషన్ బండి మల్లయ్య మర్రి వీరారెడ్డి గోరుకుంట్ల స్వామి బైరెడ్డి కొండారెడ్డి గడ్డి శ్రీనివాస్ మోతే మహేందర్ మంకు ఐలయ్య గొట్టె రాజశేఖర్ తాడెం దిలీప్ దంసాని తిరుపతి రావుల రాజబాబు దార నరేష్ రేణిగుంట రవీందర్ రావుల మోహన్ రెడ్డి ఉప్పుల మల్లారెడ్డి ఉప్పుల శ్రీనివాసరెడ్డి శాతాల మధు మారేపల్లి వంశీ జక్కు కుమారస్వామి ఆకనపల్లి వెంకటేష్ గుండార కిరణ్ పైడిపల్లి దేవేందర్ ఎండి అజ్గర్ పాషా దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన స్వప్నను సన్మానించిన రామకోటి సంస్థ

**యువతకు, మహిళా లోకానికి స్వప్న ఆదర్శం**

**కొనియాడిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**


**కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు**



గజ్వేల్ పట్టణానికి చెందిన సిరినేని స్వప్నకు వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందడం అభినందనీయమని అన్నారు బుధవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు స్వప్నకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంత ఆడబిడ్డకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వృక్ష శాస్త్రంలో డాక్టరేటు పట్టా రావడం ఆనందంగా వుందని, ఇది మహిళ లోకానికి, యువతకు ఆదర్శం అని కొనియాడారు. విద్యా రంగంలో మరెన్నో పరిశోధనలు చేసి భవిషత్తు యువ తరానికి ఆదర్శం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్న తండ్రి వెంకట్ రెడ్డి సామాజిక కార్యకర్త సాధిక్ పాషా, సంతోష్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి వరంగల్ బహిరంగ సభ కరపత్రం వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీ భావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో

**జనగామ,ఆగస్టు 20 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ఈ నెల 24 ఆగస్టు న హన్మకొండ వరంగల్ అంబేద్కర్ భవనంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని జనగాం జిల్లాలో పిలుపునిస్తు జనగామ జిల్లా అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తూ తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పాకాల వెంకన్న మాట్లాడుతూ దండకరణ్యంలో వున్నా 28రకాల ఖనిజా సంపదను లక్షల కోట్ల విలువ ఐన ఆదివాసీ సంపదను అధాని, అంబాని కార్పొరేట్ కంపెనీలకు ధరపోస్తున్నారని ఆదివాసీల మీద దాడులు ఆపివేయాలని ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని భూటకపు ఎన్కౌంటర్ల ఆపాలని అడవిలో వున్నా పోలీస్ క్యాంపుల్ ఎత్తి వేయాలని అన్నారు. తెలంగాణ ప్రజాఫ్రంటూ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్ల గౌడ్ మాట్లాడుతు కేంద్రప్రభుత్వం ఆదివాసుల మీద జరుగుతున్న దాడులను ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కడవంచ యాకస్వామి మాట్లాడుతు బీజేపీ ప్రభుత్వం మోడీ, అమీషా మావోయిస్టుల పేరు మీద ఆదివాసులను చిత్ర హింసలు పెట్టి కాల్చి చంపుతున్నారు.ఈ అమానుషానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆదివాసీ హక్కుల పోరాట వేదిక అంబెద్కర్ భవన్ హన్మకొండలో జరుగుతున్న భారీ బహిరంగ సభను. విద్యార్థులు, మేధావులు, అన్ని రకాల పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచినారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి నాయకులు యెషమళ్ళ శ్రీనివాస్, కొండబోయిన రవి, మెడ రంజిత్,మల్లేష్, సుధాకర్ భూపోరాట జిల్లా అధ్యక్షులు ఇల్లాందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చెరువుని తలపిస్తున్న పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ స్కూల్

**పట్టించుకోని మండల అధికారులు**



**సామాన్యుడి అస్త్రం ( ఆగస్టు 20)** జూలూరుపాడు లోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ పాఠశాల లో చుట్టుపక్కల ఉన్న కాలనీలో మరియు రోడ్డు కిరువైపులా డ్రైనేజీ లేని కారణంగా చిన్నపాటి వర్షం కురిసిన కానీ నిండు చెరువుల తలపిస్తున్న పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ స్కూల్. దానివలన అందులోని పిల్లలు రాకపోకలు మరియు స్కూల్ టీచర్స్ లకు కూడా ఇబ్బందికరంగా మారుతుందని పిల్లల పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి సంబంధించిన అవసరాలను దాన్ని నిర్మూలన చేసే విధంగా ఉన్నతాధికారులు స్పందించి తగిన పనులను ప్రారంభించి స్కూల్ యొక్క ప్రాంగణాన్ని నీట మునగకుండా చూడాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు

# 50లక్షల రామ నామాలు లిఖించిన గందె రమేష్ అభినందనీయం

**నేటి యువతకు ఆదర్శం గందె రమేష్**

**15 సంవత్సరాల రామకోటి లిఖితం అమోఘం**

**ఘనంగా సన్మానించిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**

రామ నామమే ప్రాణమని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ పిలుపుమేరకు గత 15 సంవత్సరాల నుండి అరక్షణం కూడా వృధా చేయకుండా 50 లక్షల రామ నామాలను లిఖించి రామకోటి సంస్థకు అందించి రామభక్తిని చాటుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన యువ భక్తుడు గందె రమేష్. బుధవారం నాడు భద్రాచల సీతారాముల శాలువాతో ఘనంగా సన్మానించి భద్రాచల తలంబ్రాలు దంపతులకు అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. 50లక్షల రామ నామాలు గందె రమేష్ లిఖించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి నామాన్ని ప్రతి రోజు తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు కూడా లిఖించి రామకోటి సంస్థకు అందిస్తున్నారని తెలిపారు. శాశ్వతమైనది రామనామం ఒక్కటే అన్నారు. రామకోటి సంస్థ తలపెట్టిన 1000కోట్ల లిఖిత మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.



సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# కవ్వంపల్లి రాజేశం పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం





**సామాన్యుడి అస్త్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** మానకొండూరు శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా కరీంనగర్ జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లోని వారి నివాసంలో బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కవ్వంపల్లి రాజేశం పార్తివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అంత్యక్రియలలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు శాయంపేట సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు సాధన సమితి సభ్యుల అక్రమ అరెస్ట్.

**సామాన్యుడి అస్త్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ( అఖిల్ ) :** ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గం లోని దళిత బంధు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలనీ హుజురాబాద్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్దా ధర్నా చేయాలనీ దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో బాధితులకు పిలుపునివ్వడం జరిగింది. ధర్నా కార్యక్రమన్ని అడ్డుకొని ఎక్కడి వాళ్ళను అక్కడే అక్రమ అరెస్ట్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది మే 25 2025 న గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు కానీ మూడు నెలలు గడుస్తున్న కనీసం 300మందికి కూడా నిధులు మంజూరు చేయడం లేదు ఈ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తూ దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది గతంలో హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం కలిపి సుమారు 44మంది క్లస్టర్ ఆఫసర్ లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ చేసి చేసారు దానిని ఇప్పుడు పరిగణలోకి తీసుకోకుండా మండలానికి ఒక స్పెషల్ ఆఫసర్లను నియమించి యూనిట్ వెరిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ పడే అవకాశం ఉన్నందున దళితబందు లబ్ధిదారులు ఆందోళనాకు గురవుతున్నారు కావున వెంటనే ప్రభుత్వం స్పందించి యూనిట్




వెరిఫికేషన్ ప్రక్రియ లేకుండ స్పెషల్ ఆఫసార్లు లేకుండా కేవలం ఎంపీడీఓ మరియు మున్సిపల్ కమిషనర్ ల ద్వారా డైరెక్ట్ గా ఆఫీస్ కి వెళ్లే విదంగా కలెక్టర్ ఆదేశాలు జరిచేయాలి లేనిపక్షంలో రానున్న రోజుల్లో దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సుమారు 5000 కుటుంబాలతో ఆందోళన కార్యక్రమలు చేయడానికి వెనకడుగు వేయమని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్ మహంకాళి రమేష్ కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ గాజుల కుమార్ ఇనుగాలా బిక్షపతి ఎల్కపల్లి ఉదయ్ కుమార్ అకినపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించిన దేశిని కోటి ,

## పట్టాన అధ్యక్షుడు సుంకరి రమేష్ ...

**సామాన్యుడి అస్త్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ( అఖిల్ ) :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మరియు దేశిని కోటి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. సందర్భంగా దేశిని కోటి .సుంకరి రమేష్ .పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి ఉన్నప్పుడు కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక రంగంలో మన దేశానికి విదేశీ పెట్టుబడులు లాంటి అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధి దేశ పురోగతిని చక్కదిద్దారు 21 సంవత్సరం ఉండబడిన ఓటు హక్కును 18 సంవత్సరాలకే కుదించారు భారతదేశం కోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించారు చివరికి దేశం కోసమే ప్రాణాలర్పించారు. అలాంటి గొప్ప కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం అని వాళ్ల తల్లి స్వర్గీయ ఇందిరా గాంధీ కూడా దేశం కోసం ప్రాణాలర్పించారు అని 20042009లో దేశ





ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీకి అవకాశం వచ్చిన పదవులు ముఖ్యం కాదు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుండాలని ఒక ఆర్థికవేత్త అయినా మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు ప్రధానమంత్రిని దేశా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారు. ఇలాంటి కుటుంబం కోసం వారి ఆశయాలను వారి ఆశయ సాధనల కోసం మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ యువ నాయకులు సైనికులుగా పనిచేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న ఎలగందుల స్వరూప శ్రీహరి, శ్రీపతి నరేష్, దిడ్డి రాము, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు, సూర్య కాంగ్రెస్ నాయకులు పార్లపల్లి నాగరాజ్ ముద్దమల్ల రవి పంజాల అనిల్ ఎండి సలీం పాషా, పిడుగు భాగ్యలక్ష్మి కుదాడితిరుపతి, మర్రి రామ్ రెడ్డి అశోక్ భాస్కర్ ,ప్రవీణ్ ,తిరుపతి, శ్రీనివాస్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుక,

**సామాన్యుని అస్త్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి** ధర్మారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రధానిగా వారు చేసిన సేవలు కంప్యూటర్లు,టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశ పెట్టడంతో పాటు,స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు.మరియు ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని వారు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, వైస్ చైర్మన్ ఆరిగే లింగయ్య,ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు అజయ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోగాల తిరుపతి, కొత్త నర్సింహులు, ఉతెం రాజయ్య, కమలేష్, బొల్లి స్వామి, శకరయ్య,ఓరేం చరంజీవి, కంపెల్లి రాజేశం,ధ్యాగేటి ఉదయ్,గంగరెడ్డి,రాజేందర్ రెడ్డి,సతీశ్, లచ్చయ్య, విరుపల్, నరేష్,స్వామి, యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు,




## నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో 21685ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన వైరా వాసి

**సామాన్యుడి అస్త్రం (ఆగస్టు 20)** ఖమ్మం జిల్లాలోని వైరాకు చెందిన మిట్టపల్లి నాగేశ్వరరావు (గోల్డ్ షాప్) అనురాధ దంపతుల కుమార్తె డాక్టర్ మిట్టపల్లి ఐశ్వర్య మంగళవారం ప్రకటించిన ఆల్ ఇండియా నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో 21685 ర్యాంకు సాధించింది. నల్గొండ జిల్లా నార్కెట్పల్లి కామినేని హాస్పిటల్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో ఐశ్వర్య కు ఆల్ ఇండియా ర్యాంకు రావటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి సత్యంబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు వై బుచ్చి రామారావు చెరుకూరి శ్రీనివాసరావు గద్దె నీరజ మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సునీత రంగా సత్యనారాయణ నంబూరు శ్రీనివాసరావు షేక్ లాల్ అహ్మద్ రంగా వాసవి మిట్టపల్లి మంజుల రాయల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి సంధ్య రాయపూడి వెంకటేష్ రాయపూడి రజిని గజ్జల కృష్ణమూర్తి పెనుగొండ ఉపేందర్ రావు రాయపూడి నారాయణరావు ముళ్ళపాటి సీతారాములు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ మిట్టపల్లి నాగేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు నూకల అన్నపూర్ణ తదితరులు అభినందనలు తెలియజేశారు



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి కి 3 రోజులు జైలు శిక్ష

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగస్టు 20** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్. బి రాజేశ్వరరావు ఆధ్వర్యం లో డ్రంక్ డ్రైవ్ లో దొరికిన నలుగురు వ్యక్తులను గోదావరిఖని సెకెండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరిచారు అందులో ముగ్గురికీ 9000 రూపాయలు జరిమానా విధించారు ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నా రెండోవ సారి పట్టుబడిన కొల్లూరి ప్రసాద్ కు మూడు రోజులు జైలు శిక్ష విధించారు అనంతరం కరీంనగర్ జిల్లా జైలు కు తరలించారు



## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 20** పాములపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వల్లకాటు క్రాంతి కుమార్ ఇంటి గృహప్రవేశం లో పాల్గొన్న పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి పాల్గొన్నవారు మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ కొండపోచమ్మ డైరెక్టర్ మంగి కిషన్ ,పద్మనర్సింలు,గ్రామ ఉపాధ్యక్షుడు మల్లేష్ లక్ష్మణ్,కొండల్ రెడ్డి,స్వామి,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కొమురవెల్లి మల్లన్నను దర్శించించుకున పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ,ఆగస్టు 20 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కోలుకొని ఈరోజు కొమురవెల్లి మల్లన్నను దర్శించించుకున పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గానికి విచ్చేస్తున్న మన శాసన సభ్యులు డా పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కొమురవెల్లి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే ని కలిసి స్వాగతం పలికినా తరిగొప్పుల మండల బిఆర్ఎస్ నాయకులు

## వినాయకునికి ప్రత్యేక పూజలు

**జనగామ,ఆగస్టు 20 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్ వాడా వినాయకుని గుడిలో చివరి శ్రావణ బుధవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజలను చిదరంబర శాస్త్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అదేవిధంగా, జనగామ జిల్లా కేంద్రంలోని ఆంధ్ర బ్యాంకు వద్ద వాసు గణపతి దేవాలయం ప్రాంగణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం గణేష్ పందిరి ద్వజారోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యగారు పవన్ శర్మ, ఈశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో వేడుకలను విజయవంతం చేశారు



# తలకొండపల్లిలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





తలకొండపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ....ఆధునిక ప్రపంచ కాన్వాస్ పై అద్భుత భారత భవితను చిత్రించిన విజనరీ లీడర్,భారతరత్న మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళ్ళు అర్పించము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అజీమ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, టౌన్ అధ్యక్షులు పెరుమండ్ల రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డేవిడ్, రేణురెడ్డి, యాదగిరి,తుమ్మ నరసింహ, శేఖర్, శ్రీను,దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక

**సామాన్యుడి అస్త్రం, ఆగస్టు 20 :-** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ ముందు కొమరం భీమ్ – అంబేద్కర్ విగ్రహాల వద్ద గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో- కన్వీనర్ మెంతెన సంజీవరావు లు పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ ,పెసా తదితర ఆదివాసి చట్టాలు పరిరక్షించబడాలని, మావోయిస్టులు ,నక్సలైట్ల పేరుతో ఆదివాసి జాతి హననానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా ఈనెల 24న వరంగల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఆదివాసీ, ఇతర పీడిత ప్రజలు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీ సోరీ, మానవ హక్కుల కార్యకర్త,సామాజిక న్యాయవాది బేలబాటియా ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ నుండి జేవి చలపతిరావు, మాస్ లైన్ నుండి పోటు రంగారావు, జాన్ వెస్లీ (సిపిఎం) రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, (సిపిఐ )రాష్ట్ర కార్యదర్శి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితర రాష్ట్ర ,జాతీయ స్థాయి నాయకత్వం పాల్గొని ప్రసంగించనున్నారని నాయకులు తెలిపారు. ఈ బహిరంగ సభ ప్రధానంగా మధ్య భారతంలోగల దండకారణ్య ప్రాంతంలోని ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీల ఉద్యమకారుల జీవించే హక్కును రక్షించుకోవాలని, బస్తర్ లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ బలగాల క్యాంపులను వెంటనే ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం విప్లవకారులతో శాంతి చర్చలను కొనసాగించాలని, తక్షణం కాల్పుల విరమణను ప్రకటించాలని, భారత రాజ్యాంగం ఆదివాసి లకు కల్పించబడిన హక్కులన్నింటినీ అమలు చేయాలని, 1996 పెసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం ఫిఫ్త్ షెడ్యూల్ లను రక్షించుకోవడానికి పోరాటం ద్వారానే సాధ్యపడుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ , కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు..,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామటెంకి అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అరెం నరేష్, మండల కార్యదర్శి



, లాలు సారయ్య, వట్టం కన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ, చింతా వెంకటేశ్వర్లు తుడుందెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, రమణ బాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షుడు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోరం శాంతయ్య మండల కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈసం పాపారావు, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నుండి గుగులోతు రామచందర్, తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, కొడెం వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, పూణెం శ్రీను రాష్ట్ర ప్రచార కార్యదర్శి, చింత వెంకటేశ్వర్లు, ఏఐటీఎఫ్ నుండి ఈసం కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పరిషిక రవి, ఏ ఎస్ పి నుండి పూణెం రమణబాబు, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సుగుణ రావు, కాంగ్రెస్ బసవయ్య, ముత్తయ్య ,రమేష్ మేక సారయ్య, గొగ్గిల సాంబశివరావు, అరెం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ సంఘ్ బీ ఎం ఎస్ కార్నర్ సమావేశం






**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని 20** బుధవారం రోజు నా 20 .8.2025 మధ్యాహ్నం 2.30గంటలకు 5 ఇంక్లైన్ చౌరస్తా కూడలిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని సింగరేణి పరిశ్రమ సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారముగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేసినారు, మైన్స్ మినరల్స్ డెవలప్ మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ 2015 ప్రకారము వేలంపాట ద్వారా నూతన బొగ్గు గనులను సాధించుటకు రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు, సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.39,669 కోట్లు వెంటనే సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, ఆకుల హరిణ్ సెంట్రల్ ట్రెజరర్, గంగిశెట్టి నరసింహులు, మేడ రామ్మూర్తి, పల్లె శ్రీనివాస్ పిట్ కార్యదర్శి, తాట్ల లక్ష్మయ్య, తుమ్మ గట్టయ్య,పోరండ్ల వెంకటేశం, ఆకుల వీరేశం, ఎన్ గంగారాం, కె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రామగుండం ఏరియా వన్

# బిగ్ ట్విస్ట్.. ఆ విషయంలో ఎన్ డి ఏ కూటమికి జగన్ సపోర్ట్

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్**
ఏపీ రాజకీయాల్లో సంచలన పరిణాయం చోటుచేసుకుంది. వైసిపి అధినేత జగన్ ఎన్డీఏ కూటమికి మద్దతు ప్రకటించారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ కు సపోర్ట్ చేస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి మద్దతు కోరగా జగన్ అంగీకరించారు. వైసీపీ తరఫున లోక్సభలో నాలుగు, రాజ్యసభలో



ఏడుగురు ఉన్నారు. గతంలోనూ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సపోర్ట్ చేసిన వైసిపి, ఈసారి కూడా అదే



విధానం కొనసాగిస్తుంది.

## ఘనంగా టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

**జనగామ,ఆగస్టు 20 సామాన్యుడి అస్త్రం** దిన పత్రిక జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రమేష్ యాదవ్ సమాజంలో ఉన్నత విలువలకు విలువను ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్





యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ ఉపాధ్యక్షులు సాంబయ్య రాజు,కోశాధికారి నవీన్ చారి, సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి బ్యాటరీ సైకిల్ను మంజూరు చేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు

**సామాన్యుని అస్త్రం న్యూస్ పెద్దపెల్లి జిల్లా,** ధర్మారం మండలం సాయంపేట గ్రామానికి చెందిన వికలాంగుడైన సిలువేరి సత్తయ్య గారు బ్యాటరీ సైకిల్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి బ్యాటరీ సైకిల్ను మంజూరు చేయించి గురువారం రోజున సత్తయ్య గారికి అట్టి బ్యాటరీ సైకిల్ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిగిన వెంటనే స్పందించి సత్తయ్యకు బ్యాటరీ సైకిల్ను మంజూరు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



**సామాన్యుని అస్త్రం పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి న్యూస్**

కొలుముల స్వర్ణలతదామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా దంపతుల పెద్ద కూతురు సాగ్నిక పుట్టినరోజు సందర్భంగా దామోదర యాదవ్ స్వాగ్రామమైన ధర్మారం మండల కొత్తూరు గ్రామంలో 10 నిరుపేద కుటుంబాల పూరి గుడిసెలకు తాటిపత్రిలు వర్షాకాలం సందర్భంగా పంపియ్యగా అట్టి తాడిపత్రిలను కొత్తూరు సభ్యులు లింగమూర్తి మాజీ సర్పంచ్ మల్లేశం తో మిగతా సభ్యులు తో కలసి పంపిణీ చేయించిన దామోదర్ యాదవ్, వర్షాకాలం సందర్భంగా మాకు తాడిపత్రిలు పంపించినందుకు గాను దామోదర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన 10 కుటుంబ సభ్యులు



## రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 20** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 81వ జయంతి సందర్భంగా సిద్ధిపేట జిల్లా కేంద్రం లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ మరియు డీసీసీ ఉపాధ్యక్షులు ఆనంతుల శ్రీ కృష్ణ. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశం కోసం ప్రణాలర్పించిన గొప్ప నాయకులు రాజీవ్ గాంధీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ డీసీసీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ఏర్పుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్ల యేసు,



జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, అంకిరెడ్డి పల్లి ఉపసర్పంచ్ నర్సింగారావు, ఆత్మ కమిటీ మెంబెర్స్ శ్రావణ్ కుమార్, ఆకారం శ్రీను, ఎన్ఎస్ యూఐ జిల్లా కార్యదర్శి భాను చందు తదితరులు పాల్గొన్నారు.

## భూములు ఇచ్చిన రైతులకు శ్వేత న్యాయం జరగాలి

ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు



**మణుగూరు, ఆగష్టు 20 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు మండల జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు శాశ్వత పరిష్కారం. ఉద్యోగం ఎకరానికి 50 లక్షలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి సాంబశివరావు అన్నారు. మణుగూరులో ఉన్నటువంటి రాజుపేట విఠల్ రావు నగర్, గాంధీ బొమ్మ సెంటర్, గాంధీనగర్, పగిడేరు, తిర్లాపురం, సింగారం, మణుగూరు పట్టణం పర్యావరణ సమస్యతో మంచినీళ్లు, గాలి, కలుషితం వంటి సమస్యలతో ప్రజలు విపరీతమైన అనారోగ్య సమస్యలు. సింగరేణి యంత్రాంగం మాత్రం తూతు మంత్రంగా పనులు చేసి గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. హాస్పటలు, ఉపాధి అవకాశాలు భూ నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ సిపిఎం నాయకులు జెసి కి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. సీనియర్ నాయకుడు నెల్లూరు నాగేశ్వరరావు, దామల్ల వెంకన్న, సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం, సీఐటీయూ నాయకులు సాయికుమార్ పాల్గొన్నారు.

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 20** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్



అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ



కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, (ఆర్ ఫ్ ఎస్ ఎల్)సిబ్బంది పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ను బాధితుడికి అప్పగించిన ఎస్ఐ నరసింహారావు




**(సామాన్యుడి అస్త్రం: తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా, కంభం లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ఎస్ఐ బి.నరసింహారావు బాధితుడికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా కంభం పట్టణంలో ఏప్రిల్ నెలలో షేక్ అహమ్మద్ బాషా తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. ఫోన్ పోయిన వెంటనే మొబైల్ స్విచ్చాఫ్ కావడంతో అహమ్మద్ బాషా వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటింటీ రిజిస్టర్ (సీఈఐఆర్) వెబ్సైటులో నమోదు చేయగా పోగొట్టుకున్న ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ను ట్రాక్ చేసి పోలీసులు ఫోన్ ను బుధవారం రికవరీ చేశారు. అనంతరం ఎస్ఐ నరసింహారావు బాధితుడు అహమ్మద్ బాషా కు ఫోన్ ను అప్పగించారు. దీంతో అహమ్మద్ బాషా ఎస్ఐ నరసింహారావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ.. ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్లో నమోదు చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలన్నారు. దీని ద్వారా ఫోన్ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్స్టేసన్లో అప్పగించాలన్నారు. అంతే కాని అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం అని ఎస్సై నరసింహారావు తెలిపారు.

# మణుగూరు ఓసి విస్తరణ సందర్భంగా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ డి. వేణుగోపాల్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు

**మణుగూరు, ఆగష్టు 20 సామాన్యుడి అస్త్రం:** మణుగూరు ఓసి విస్తరణ సందర్భంగా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ డి.వేణుగోపాల్ కి వినతిపత్రం అందజేసినట్లు మణుగూరు సామాజిక సేవకుడు కర్నే బాబురావు విలేకరులకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఓసి విస్తరణకు సంబంధించి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ సభలో మణుగూరు ఓసి విస్తరణ తప్పనిసరి అని భావిస్తూ మేము సానుకూలంగా పాజిటివ్ గా స్పందిస్తున్నాము అలాగే ఈ క్రింది సమస్యల పరిష్కారానికి మీ ద్వారా తగుచర్యలు చేపట్టవలసిందిగా కోరారు. నిర్వాసిత గ్రామాల ప్రజలకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా ఉపాధి కల్పించాలి అయితే ఇది పూర్తిస్థాయిలో అమలు కావటం లేదన్నది మాకున్న అభిప్రాయం స్థానిక ఎస్ఎంఎస్ ప్లాంట్లు (బ్లాస్టింగ్ విభాగం) లో సింగరేణి యాజమాన్యం ఆదేశాలను బేఖాతరు చేస్తూ సంబంధిత కాంట్రాక్టర్ ఇటీవల కాలంలో 30 మందికి పైగా నాన్ పిడిఎఫ్ లను పనిలో పెట్టుకున్నాడని, ఎక్స్ప్లోజివ్ క్యారియర్ డ్రైవర్లుగా ఇతర ప్రాంతాల నుంచి తెచ్చుకున్నారని నిర్వాసితుల ఆరోపణ. దీనిపై విచారణ జరిపించాలి అదే నిజమైతే కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టాలి దయచేసి ఆ స్థానంలో నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి. అలాగే స్థానిక ఓబీ కంపెనీలలో పని కోసం వెళ్లిన నిర్వాసితులను స్థానికులను లోకల్ వాలెంకో ఇదర్ కామ్ నహీ మిల్తా బాహర్ జావో అంటున్నారు. గేటు నుండి సెక్యూరిటీ వారు గెంటివేస్తున్నారు ఇతర సివిల్ పర్చేస్ టెండర్లలో కూడా నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయి పని లేక అనేక మంది మెడికల్ వీటీసీ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు కూడా ఉన్నారు. పని కోసం తిరుగుతున్నారు దయచేసి స్థానిక ఓబీ కంపెనీలలో నిర్వాసితులకు స్థానికులకు సింగరేణి కుటుంబాలు చెందిన



నిరుద్యోగులకు 80% ఉపాధి కల్పించే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని సింగరేణి ఎండి ఎన్. బలరాం ఆదేశాలు కూడా అమలు చేయాలని ఏరియా సింగరేణి యాజమాన్యం కూడా స్పందించాలని ఆయన కోరారు.

# 35 గోవా మద్యం ఫుల్ బాటిళ్లు సీజ్ ఒక వ్యక్తి అరెస్టు.

అక్రమ మద్యం అమ్మకాలపై దాడులు నిర్వహించిన కంభం (ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి )



**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా, కంభం మండలం కంభం గ్రామంలో స్థానిక నెహ్రూ నగర్ నందు గోవా మద్యం అమ్మకాలపై కంభం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోతురాజుటూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 35 గోవా ఫుల్ (750 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మినా, బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు....

# పల్లెల్లో పట్నం రౌడీలు






భూ ఆక్రమణకు వచ్చి బెదిరింపులు
కోర్ట్ ఉత్తర్వులు ఉన్న బోర్డులు
తొలగించారంటూ కార్మికుల ఆందోళన

**సామాన్యుడి అస్త్రం ఆగస్టు 20** ములుగు. పల్లెల్లో భూ ఆక్రమణకు పట్నం రౌడీలతో వచ్చి కోర్టు ఉత్తర్వులు ఉన్న బోర్డులను తొలగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అక్రమార్కులంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నా కార్మికులు. మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 89 లో 33 ఎకరాల 30 గుంటల భూమి దుబాయ్ సలీం ఖాన్ వ్యక్తి పేరు మీద కలదు. అయితే ఈ భూమిలో గత నలభై ఏళ్లుగా ఉంటూ అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో ఆశీర్వాద్ మెటల్ ఇండస్ట్రీ పేరిట క్రషర్ కంపెనీని నిర్వహిస్తున్నారు సలీం ఖాన్. కాగా ఈ భూమి కాలి స్థలంగా చూపి ఉన్నది లేనట్లుగా పంజాబ్ కి చెందిన మరో వ్యక్తి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తుల ప్రోద్బలంతో పంచనామా చేయించుకుని స్థలం మాదేనంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని క్రషర్ నిర్వాహకుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. అయితే ఏళ్లుగా ఇదే స్థలంలో క్రషర్ నిర్వహిస్తున్నామని,చుట్టూ గ్రామస్తుల పంటపొలాలు సైతం ఉన్నాయని ఆయన అన్నారు. ఎప్పటి నుండో ఉన్న మా స్థలంలో కొంతమంది వ్యక్తులు రౌడీలను తెచ్చి కంపెనీ కార్మికులను, నిర్వాహకులను బెదిరింపులకు గురి చేయడం బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు. ఏళ్లుగా ఈ కంపెనీలో సుమారు 150 మంది కార్మికులం ఉపాధి పొందుతున్నామని గ్రామస్తులు తెలిపారు. అయితే రెవెన్యూ రికార్డుల్లో ఉన్న భూమిని ఎక్కువ మంది వ్యక్తుల పేరిట డబుల్ రిజిస్ట్రేషన్లు చేయడంతో ఎక్సెస్ భూమి గా మారిందని తద్వారా ఈ సమస్య ఉత్పన్నమైందని గ్రామస్తులు తెలిపారు. కావున సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ చూపి ఈ భూ సమస్య పరిష్కారం చేయాలని వారు కోరుతున్నారు.

# సుంకేసుల గ్రామంలో 23 మంది వికలాంగులకు నోటీసులు జారీ


Government of Andhra Pradesh
CERTIFICATE FOR PERSON WITH DISABILITY
(Issued under the authority vide G.O.Ms.No.31, WD CW & DW Dept.Dated 01.12.2009)

Medical Board : Rajiv Gandhi Institute of Medical Sciences , Ongole
ID No.of Person with Disability : 08122060140116158
Date of Issue : 09/05/2016

- This is certified that Shri Dudekula Masthan Vali , S/o Dudekula Pedda Asan , Male , age 28 years, Sunkesula Habitation, Sunkesula Village, Pedaraveedu Mandal, Prakasam District, is suffering from Permanent disability of the following category:-
  Physical(Locomotor/Orthopaedic) Disability .
  The disability is in relation to his : Left Upper Limb,Left Lower Limb.
  Sub-type of disability : Post Head Injury Sequel.
  Cause of Disability : Accident.
  Post Head Injury Sequele with Left Hemi Paresis .
- Re-assessment of this case is not recommended.
- Percentage of disability in his case is 78 % [ Seventy Eight percent ].
- He meets the following physical requirements for discharge of his duties. S-can perform work by sitting.
- Identification Marks of Person with Disability:-
  a) A Mole On The Right Hand .
  b) A Mole On The Left Side Of The Shoulder .



పూర్తి వైకల్యం కలిగిన 13 మందికి సదరం సర్టిఫికెట్లు రిజెక్ట్ చేసినట్లు ఆదేశాలు

**(సామాన్యుడి అస్త్రం: తెలుగుదినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామం లో దాదాపు 13 మంది వికలాంగుల పెన్షన్ లు పూర్తిగా రద్దు చేసినట్లు నోటీసులు ఇవ్వడం జరిగింది. మరియు అసలు పూర్తి వైకల్యం కలిగిన వారికి కాలు చేతులు పడిపోయిన వారి పెన్షన్ లు రద్దు చేయడం జరిగిందని కొంతమంది పెన్షన్ దారులు లబోదిబో అంటున్నారు. డాక్టర్ లు సదరం సర్టిఫికెట్ లో వైకల్యం 40% పైన ఉన్న కూడా మమ్మల్ని పెన్షన్ దారుల పరిగణలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం మాకు పెన్షన్ రాదని చెప్పడానికి ఈ నెలలో ఇంటింటికి నోటీసులు ఇచ్చారని పెన్షన్ దారులు ఇదెక్కడి న్యాయం అంటూ మమ్నల్ని పట్టించుకునే వారు లేరా అంటూ ఆందోళన చెందారు. పై ఫోటో లో ఉన్న వ్యక్తి పూర్తి వైకల్యం కలిగి మంచానికే పరిమితం అయిన దూదేకుల మస్తాన్ వలి (తండ్రి) పెద్ద అస్సాన్ 78% వైకల్యం కలిగి ఈయన గత కొంత కాలంగా ఆక్సిడెంట్ అయ్యి కొన్ని సంవత్సరాలుగా ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ వచ్చిన పెన్షన్ తో కాలం గడుపుతూ జీవనం కొన సాగిస్తున్నాడు. అనంతరం పై ఫోటో లో వ్యక్తికీ 78% పూర్తి వైకల్యం ఉన్నా కూడా అనర్హులుగా గుర్తించడంలో కారణాలేంటి అని కుటుంబ సభ్యులు వాపోయారు. ఆ క్యాంపుల్లో భాగంగా అర్హత గల వైద్యులను కాకుండా శిక్షణలో ఉన్న వైద్యులను ఉపయోగించారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు అనర్హులుగా ప్రకటించిన వారిలో అర్హులుగా గా ఉన్న దివ్యాగుల పత్రాలు చూసి పరిగణలోకి తీసుకోవాలని కుటుంబ సభ్యులు మరియు దివ్యాంగులు కోరుతున్నారు.

# బాలికల బీసీ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ :** తేది 20.08.2025 బుధవారం నాడు పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం నాయుడు పాలెం గ్రామపంచాయతీ లో 50 లక్షల రూపాయల ఎన్టిపిసి సి ఎస్ ఆర్ నిధులతో నిర్మిస్తున్న బాలికల బీసీ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఈ యొక్క కార్యక్రమంలో ఎన్టిపిసి ఏజీఎం, ఎన్టిపిసి హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ ప్రకాష్, ఎంపీడీవో రమేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, వియ్యపు చిన్న, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు, మాజీ ఎంపీపీ సభ్యులు మాసరపు అప్పలనాయుడు, గ్రామ సర్పంచ్ కొండ్రపు సీతా రామయ్య, ఎంపీటీసీ కొండ్రపు శ్రీరామ్మూర్తి, గ్రామ సీనియర్ నాయకులు కొండ్రపు శ్యామల, కొండ్రపు సన్నీ, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ్రపు



కన్నమ్మ నాయుడు, ముత్యాలంపాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల ముత్యాల, ఎంపీటీసీ అర్జల్ల రవి, బీగిడి రామ గోవింద, కెఎన్ఆర్, రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, వర్రీ పరదేశ నాయుడు, వెన్నెల నరసింహారావు, వెలుగు అనిల్ మొదలగు పరవాడ మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలో ఈ యొక్క శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొనే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. హైదరాబాద్ పాత బస్తీ.. ఓల్డ్ సిటీ కాదు. ఒరిజినల్ సిటీ. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు



నిర్మించబోతున్నాం. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నాం. నగర అభివృద్ధి అడ్డుకునే వారు మనకు శత్రువే" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

### దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని కొనియాడారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడు అయ్యారని రేవంత్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. నేడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి. ఈ సందర్భంగా తెలంగాణ సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రేవంత్, కాంగ్రెస్ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడయ్యారు. దేశానికి సాంకేతిక నైపుణ్యాన్ని కృషి చేసిన పునాదులు వేసిన నేత రాజీవ్ గాంధీ. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం రాజీవ్ గాంధీ కల్పించారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవ్వగానే 21ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతాం. దేశ కలలు సహకారం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాల్సిందే. స్థానిక సంస్థల్లో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేత రాజీవ్ గాంధీ. సిలికాన్ వ్యాలీని ఈరోజు మహిళలు నడుపుతున్నారు అంటే రాజీవ్ ఘనతే. నేటి యువతకు ఆయన స్ఫూర్తి ప్రదాత. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నాం. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అలాగే, మూసీ ప్రక్షాళనను మన ప్రభుత్వం చేయబోతోంది అని చెప్పుకొచ్చారు.

# ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చింది? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉంది. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నది' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎన్నడూ కాంగ్రెస్‌ది సానుకూలమైన చరిత్ర కాదు..

'ఏ చరిత్ర చూసిన ఏం ఉన్నది గర్వకారణం అన్నట్లుగా.. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది' అని గుర్తు చేశారు.

### ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

'గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలి' అని కేటీఆర్ కోరారు.

### మూడు ఎరువుల బస్తాలు తీసుకుంటే రైతుపై నాన్ బెయిలబుల్ కేసు..

రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డ కేటీఆర్

మూడు ఎరువుల బస్తాలు తీసుకుంటే రైతును జైలుకు పంపిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ రాష్ట్రంలో పోలీసులు రెండే పనులు చేస్తున్నారు ఒకటి బీఆర్ఎస్ నేతలపై ఎట్ల కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా చిన్నచిన్న పిల్లలను కూడా భయపెట్టాలనేది ఒకటి. రెండోది ఎరువుల బస్తాల వద్ద కాపలా కాస్తున్నారు. ఎక్కడ రైతులు తిరగబడి అధికారులను తంతారేమోనని ఎక్కడికక్కడ పోలీసుల పహారా పెట్టి.. ఎరువుల దుకాణాల వద్ద ఎరువులు పంచే దుస్థితిలో ప్రభుత్వం ఉన్నది. వాస్తవం ఏంటంటే.. రాష్ట్ర వ్యవసాయశాఖ గానీ, మార్కెటింగ్‌శాఖ, మార్క్‌ఫెడ్ గానీ, రవాణాశాఖ, జిల్లా యంత్రాంగం మధ్య సమన్వయ లోపం కనిపిస్తుంది' అన్నారు.

నాయకుడికే వ్యవాసయంపై అవగాహన లేదు

'నడిపించే నాయకుడి వ్యవసాయంపై లేదు. పరిపాలనపై అంతకన్నా అవగాహన లేదు కాబట్టి వచ్చిన యూరియా పంచే పరిస్థితి కనిపించడం లేదు. ఇంకా దారుణం ఏంటంటే.. ఒకవైపు చాంతాడంత లైన్లు ఏ ఊరికి పోయినా కనిపిస్తుంటే.. వేలాది మంది రైతులు వర్షాల్లో లైన్లలో తండ్లాడుతుంటే.. ముఖ్యమంత్రి మాత్రం రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు.. ఇదంతా కృత్రిమ కొరత.. సోషల్ మీడియా సృష్టి అంటూ పనికిమాలిన డైలాగ్‌లతో టైంపాస్ చేస్తున్నరు తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని. క్షేత్రస్థాయిలో కూర్చొని, ఊర్లలోని తిరిగి, రైతులను కలిస్తే తెలుస్తుంది. దమ్ముంటే సీఎం, మంత్రి అయినా రైతుల వద్దకు వెళ్తే వారి పరిస్థితి, బాధేంటో తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని అభినందిస్తున్నాను. చాలాచోట్ల ఇవాళ క్షేత్రస్థాయిలో రైతులకు అండగా నిలుబడుతున్నారు' అన్నారు.

### సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది..

'పార్టీ పిలుపు ఇవ్వకపోయినా, ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా రైతులకు అండగా నిలబడ్డ బీఆర్ఎస్ నాయకత్వాన్ని అభినందిస్తున్నాను. ఊరూరా రైతులు ఆధార్ కార్డులు, వాటిపై రాళ్లు, క్యూలైన్లలో చెప్పుపెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గువచ్చే విధంగా మీడియా ఆ దృష్యాలను ప్రసారం చేస్తుంటే.. అవి కనిపించనట్లు.. రైతుల ఆక్రందనలు వినబడనట్లుగా సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది. మొన్నటి వరకు విత్తనాల కొరత, సాగునీటి సంక్షోభం.. కరెంటు కోతలు మరొకవైపు.. కొనుగోళ్ల లేమి మరొకవైపు.. ప్రస్తుతం ఎరువుల కొరత. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతుల నిర్వాకం వల్ల రైతుల్లో ఇవాళ ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. ప్రభుత్వాన్ని తిట్టని రైతు లేదు. ఒక ఎకరానికి ఒక ఆధార్ కార్డుపై ఒకే బస్తా అని చెబుతుంటే ఇవాళ అవస్థలు పడుతున్నరు' అని తెలిపారు.

రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు..

'పరకాల దగ్గర నల్లబెల్లి అనే ఊరిలో ఒక రైతు తన భార్య, కొడుకుపై ఆధార్ కార్డులు కూడా తీసుకొని మూడు బస్తాలు తీసుకుంటే.. నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. వాళ్ల కుటుంబ సభ్యుల పేరుతో తీసుకుంటే జైలుకు పంపిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం. ఇంత జరుగుతున్నా రేవంత్ పత్తా లేదు. కనీసం ఈ అంశంపై మాట్లాడడం లేదు. ఎక్కడికి వెళ్లిండో.. ఏం చేస్తున్నడో.. ఆయన ప్రభుత్వం ఏం చేస్తున్నదో చెప్పాలని కోరుతున్నా. 24గంటలు బురద రాజకీయాలు తప్ప.. రైతులకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదనేది వాస్తవం. ఇంకో అనుమానం మాకుంది. కాంగ్రెస్ నాయకులు చానా మంది చాలాచోట్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారనే అనుమానాలున్నాయి. లేకపోతే ఇంత కొరత రాదు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో రైతుల అవస్థలు లేవు. కాంగ్రెస్ రాగానే ఎందుకు ఆకస్మికంగా సమస్య వచ్చింది? బఫర్ స్టాక్‌లు పెట్టుకునే విధానం, నైపుణ్యం అధికారులకు ఉంది' అని పేర్కొన్నారు.

# మిస్ ఫైర్ అవుతున్న మర్వాడి గో బ్యాక్

హైదరాబాద్ : ఒకప్పుడు ఉద్యమాలు ప్రజల చైతన్యంతో జరిగేవి. ప్రజలు మూకుమ్మడిగా వీధుల్లోకి వచ్చేవారు. నినాదాలు చేసే వారు. నిరసనలు చేపట్టేవారు. తమ సమస్యను పరిష్కరించుకునేవారు. ఇలాంటి ఉద్యమాలే ప్రపంచ చరిత్ర గతిని.. భారతదేశ గతిని మార్చేశాయి. నేటి కాలంలో ఉద్యమాలు మొత్తం సోషల్ మీడియా ద్వారా జరుగుతున్నాయి. అంతటి అమెరికాలో కూడా ఇటీవల కాలంలో ట్రంప్ వ్యతిరేక ఉద్యమాలు సోషల్ మీడియా వేదిక ద్వారానే పుట్టడం విశేషం. ఇవి మాత్రమే కాదు చాలా ఉద్యమాలు సోషల్ మీడియా వేదికగానే జరుగుతున్నాయి.. ఈ ఉద్యమాలు సహించని వారు టూల్ కిట్ అంటూ ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ.. ఉద్యమాలు చేసే వారు ఏమాత్రం ఆగడం లేదు. పైగా రకరకాల రూపాలలో ఉద్యమాలు చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమం జరుగుతోంది. ఏకంగా అమనగల్లు అనే ప్రాంతంలో బంద్ కు పిలుపు కూడా జరిగింది. ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావడంతో ఈ బంద్ ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఈ సమస్య మూలాలను ఒకసారి పరిశీలిస్తే.. నేటికీ గ్రామాల్లో కోమట్లు, స్వర్ణకారులు, ఇతర కులవృత్తుల వారు వారి వారి వ్యాపారాలు చేస్తున్నారు. మన తెలంగాణలోకి మార్వాడీలు ఎప్పటినుంచో వచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తున్నారు. మొదటి నుంచి కూడా స్థానికుల వ్యాపారాలలో మార్వాడీలు వేలు పెట్టకూడదని నిబంధన ఉన్నది. అయితే అమనగల్లు ప్రాంతంలో మార్వాడీలు ఈ నిబంధన అతిక్రమించారు. దీంతో స్థానిక వ్యాపారులలో ఆగ్రహం కలిగింది.. దీంతో వారు మార్వాడీలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఇందులోకి కొన్ని శక్తులు ప్రవేశించాయి. అది



కాస్త రాజకీయ రంగు పులుముకుంది. ఇది కాస్త తెలంగాణలో అశాంతిని, అభద్రతను కలగజేస్తుందని ఇంటలిజెన్స్ ద్వారా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. అమనగల్లు ప్రాంతంలో ఉన్న స్థానిక వ్యాపారులు, మార్వాడీలతో సమావేశం నిర్వహించింది. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరించింది. తద్వారా సమస్య పరిష్కారమైంది. ఈ సమస్య ఇక్కడితోనే ఆగి పోయేది కాదని.. ఇంకా చాలా దూరం వెళుతుందని విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను ముగిసిపోయింది అనుకోవద్దని.. దీని మూలాలను కనుగొని పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.. సమస్య ప్రస్తుతం తాత్కాలికంగా పరిష్కారం మాత్రమే అయిందని.. ఇంకా అనేక రకాల రూపాలలో ఈ సమస్య తెలంగాణ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్‌పై 21న తెలంగాణ హైకోర్టులో విచారణ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## మేడారం జాతర.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**వరంగల్:** మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల ఆధ్యాత్మిక కుంభమేళా అనబడే ఈ మహోత్సవం విజయవంతంగా సాగేందుకు, మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతర ఎన్నడూ లేని రీతిలో వైభవోపేతంగా జరగనుందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అట్లూరు లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్కకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గిరిజనుల గౌరవానికి ప్రతీక. మేడారం మహా జాతర కోసం 150 కోట్ల రూపాయలు మంజూరు చేయడం, గిరిజనులపట్ల సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబాటు, మద్దతుకు నిదర్శనం. ఈ సారి జాతర మరింత గొప్పగా, చారిత్రాత్మకంగా జరుగుతుంది" అని పేర్కొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్..




-మొదటిపేజీ తరువాయి

రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు. ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటాయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే.. ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.



## పావురం అరెస్ట్

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలం భవానిపేట గ్రామంలో ఒక అనుమానాస్పద పావురం కలకలం సృష్టించింది. ఒక మైనర్ బాలుడు ఈ పావురాన్ని కనుగొన్నాడు. పావురం కాలికి ఒక కోడ్ రింగ్, రెక్కలపై కోడ్ లెటర్స్ ఉన్నాయి, ఇవి సాధారణ పావురాలకు భిన్నంగా ఉండటంతో గ్రామస్తులకు అనుమానం కలిగింది. పావురం గూఢచారి కార్యకలాపాలకు సంబంధించినది కావచ్చని అనుమానించిన గ్రామస్తులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పోలీసులు పావురాన్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పావురంపై ఉన్న కోడ్ రింగ్ , లెటర్స్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పావురం రెక్కలపై కోడ్ లెటర్స్ మరియు కాలికి ఉన్న రింగ్ గూఢచర్యానికి సంబంధించినవి కావచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఇలాంటి పావురాలను గతంలో కొన్ని దేశాలు గూఢచార సమాచార సేకరణకు ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయి. పోలీసులు పావురంపై ఉన్న కోడ్ లెటర్స్ ఏ భాషకు సంబంధించినవో, అవి ఏదైనా సందేశాన్ని కలిగి ఉన్నాయా అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఈ కోడ్ రింగ్ ఒక ట్రాకింగ్ డివైస్ లేదా గుర్తింపు ట్యాగ్ కావచ్చని కూడా భావిస్తున్నారు. పావురం ఎక్కడ నుండి వచ్చింది, దాని ఉద్దేశం ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడానికి పోలీసులు విచారణ చేస్తున్నారు. అలాగే, ఈ పావురం స్థానికంగా ఉన్న ఏదైనా పక్షి సంరక్షణ కేంద్రం లేదా పరిశోధన సంస్థకు సంబంధించినదా అని కూడా ఆరా తీస్తున్నారు. పావురంపై ఉన్న కోడ్‌లను డీకోడ్ చేయడానికి లేదా దాని మూలాన్ని గుర్తించడానికి సైబర్ నిపుణులు లేదా గూఢచర్య నిపుణుల సహాయం తీసుకునే అవకాశం ఉంది. గతంలో భారతదేశంలో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో, ఇలాంటి అనుమానాస్పద పావురాలు కనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు, 2020లో పంజాబ్‌లో ఒక పావురం పాకిస్తాన్ నుండి గూఢచారిగా అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. కానీ తర్వాత అది సాధారణ పావురమని తేలింది. అయితే ఇది పందేపు పావురం కూడా కావొచ్చని భావిస్తున్నారు. తమిళనాడులో పావురాల పందేలు చాలా ఫేమస్. వీటిపై చాలా సినిమాలు కూడా వచ్చాయి. ప్రొఫెషనల్ గా పావురాలను పెంచి పందేల కోసం ట్రైనింగ్ ఇస్తుంటారు. వారు తమ పావురాల గమన్నాన్ని గుర్తించడానికి డివైస్ లు కూడా వాడుతున్నారు. బహుశా ఆ పావురమే బోధనలో చిక్కి ఉంటుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. పోలీసులు ఈ దిశగా కూడా దర్యాప్తు చేసే అవకాశం ఉంది. బోధన్‌లోని భవానిపేటలో కనుగొన్న ఈ పావురం స్థానికంగా గూఢచారి



# ప్రభాస్ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఊహించలేదు

టాలీవుడ్‌లో ప్రభాస్ తొలి సినిమా ఈశ్వర్‌లో మెప్పించిన కోలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీదేవి విజయ్ కుమార్. అంతకుముందే తమిళంలో చాలా చిత్రాలు చేసిన శ్రీదేవి.. రుక్మిణి మూవీతో తెలుగులో అడుగుపెట్టింది. టాలీవుడ్‌లోనూ చాలా సినిమాల్లో తనదైన నటనతో మెప్పించింది. తెలుగులో చివరిసారిగా వీర చిత్రంలో కనిపించిన శ్రీదేవి.. చాలా ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇస్తోంది. నారా రోహిత్ హీరోగా వస్తోన్న సుందరకాండ మూవీలో కనిపించనుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన శ్రీదేవి విజయ్ కుమార్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల్లో ఒకటని.. తొలి సినిమాతోనే మాస్ హీరోగా మెప్పించారని అన్నారు. ఆ సినిమా సమయంలోనే ప్రభాస్ స్టార్ అవుతాడని మేము అనుకున్నామని తెలిపింది. కానీ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఎవరు కూడా ఊహించలేదని శ్రీదేవి వెల్లడించింది. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి అని.. ఒకరికి చెడు జరగాలని అస్సలు అనుకోరని అన్నారు. ఆయనది చిన్నపిల్లాడి మనస్తత్వమని శ్రీదేవి పేర్కొంది. కాగా. సుందరకాండ చిత్రాన్ని వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో శ్రీదేవి కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో వృతి వాఘాని హీరోయిన్‌గా నటించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది.




# ఎస్ఎస్ఎంబీ 29 కోసం ఎస్ఎస్ రాజమౌళి కొత్త ప్రయోగం.. జంగిల్ సఫారీ రైడ్ అందుకేనా..?

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి సినిమా అంటే విజువల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. జక్కన్న వీఎఫ్ఎక్స్ పార్ట్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటుంది. అందుకు మగధీర, ఈగ, బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలే ఉత్తమ ఉదాహరణగా చెప్పొచ్చు. అందుకే భారతీయ సినీ చరిత్రలో జక్కన్న సినిమాలు చాలా ప్రత్యేకమైనవిగా నిలిచాయి. కాగా ఇప్పుడిక ఎస్ఎస్ఎంబీ 29 సినిమాతో బిజీగా ఉన్నాడు ఎస్ఎస్ రాజమౌళి. మహేశ్ బాబు లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీ ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతుంది. భారత్‌లో కొన్ని కీలక షెడ్యూల్స్ షూట్ చేసిన జక్కన్న టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం ప్రస్తుతం నైరోబిలో ల్యాండ్ అయింది. ఇప్పటికే మూవీ హీరోయిన్ ప్రియాంకా చోప్రా ప్రైడ్ ల్యాండ్స్ (సింహాలకు ఆవాసమైన సవన్నా భూభాగం)లో సఫారీ రైడ్ చేసి హైనా, హిప్పోపొటామస్, ఆస్ట్రిచ్, ఆఫ్రికన్ బఫెలో లాంటి వాటిని కెమెరాలో బంధించి ఆ ఫొటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు, మూవీ లవర్స్ సినిమా గురించి ఆసక్తికర చర్చ తెరపైకి తెచ్చారు. ఇంతకీ విషయమేంటంటే ఈ సినిమా కోసం జక్కన్న సీజీ వర్క్‌కు బదులు కొత్త మెథడ్‌ను ఫాలో అవుతున్నాడని చర్చించుకుంటున్నారు. సినిమాలోని సన్నివేశాలను రియలిస్టిక్‌గా చూపించి అభిమానులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు జక్కన్న టీం నైరోబీలోని జంగిల్‌లో సఫారీ రైడ్ చేస్తూ ఇలా జంతువులను షూట్ చేస్తున్నారని అంటున్నారు. సెరెంగెటి నేషనల్ పార్క్ టాంజానియాతోపాటు ఇతర లొకేషన్లలో నెక్ట్స్ షెడ్యూల్ కొనసాగనుంది. అంటే సీజీకి బదులు కెమెరాతో తీసిన రియలిస్టిక్ సీన్లను సినిమాలో చూపించనున్నాడన్నమాట. మేకర్స్ ముందుగా చెప్పినట్టుగానే ఈ చిత్రం అద్భుతమైన గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ డ్రామా కాబోతుందని తాజా వార్తలు మరోసారి హింట్ ఇచ్చేస్తున్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మరి రాబోయే రోజుల్లో ఎస్ఎస్ రాజమౌళి టీం నుంచి ఏదైనా అధికారిక అప్‌డేట్ వస్తుందేమో చూడాలి.



# జయ్ దేవరకొండ కింగ్‌డమ్.. మాస్ సాంగ్ వచ్చేసింది!

విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా మెప్పించింది. జూలై 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే రూ.80 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ నుంచి సూపర్ హిట్ సాంగ్ మేకర్స్ రిలీజ్ చేశారు. రగిలే రగిలే అంటూ సాగే మాస్ సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాట విజయ్ ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు. కాగా.. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు.



# ట్విస్ట్‌తో ఓటీటీలోకి పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు.. ఇంతకీ ఏం మార్పులు చేశారో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా హరిహరవీరమల్లు పార్ట్-1 జులై 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అభిమానులను నిరాశపరిచింది. సినిమాలో వచ్చే కొన్ని సన్నివేశాలపై భారీ ఎత్తున ట్రోల్స్ వెల్లువెత్తాయి. కాగా థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయలేకపోయిన ఈ చిత్రం ఓటీటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. కేవలం నాలుగు వారాల వ్యవధిలోనే ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది హరిహరవీరమల్లు. ఈ మూవీ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా పలు మార్పులతో ఓటీటీ వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. ఓటీటీ మూవీ లవర్స్ కోసం కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేశారు. వీఎఫ్ఎక్స్ హార్స్ రైడింగ్ సెకండాఫ్‌లో పవన్ కల్యాణ్ విల్లు ఎక్కుపెట్టే సన్నివేశాలపై ప్రేక్షకులు, అభిమానుల పెద్ద ఎత్తున ట్రోల్స్ వచ్చిన విషయం తెలిసిందే. తుఫాను వచ్చే సమయంలో వారి మధ్య జరిగే ఘర్షణకు సంబంధించిన సీన్లను తీసివేశారట. ఓటీటీ వెర్షన్‌లో ఈ సన్నివేశాలను పూర్తిగా తొలిగించారని ఇన్‌సైడ్ టాక్. కొత్త వెర్షన్ ప్రకారం అసుర హననం పాట తర్వాత పార్ట్ 2 అనౌన్స్‌మెంట్‌తో సినిమా ముగియనుంది. బాబీ డియోల్‌తో ఎదురుపడే సన్నివేశాలు, సైక్లోన్ ఫైట్ సహా 15 నిమిషాలు ఓటీటీ వెర్షన్‌లో తీసేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ కట్స్ తీసేయగా ప్రస్తుతం హరిహరవీరమల్లు ఓటీటీ రన్‌టైం 2 గంటల 33 నిమిషాలన్నమాట. మరి ఓటీటీలో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టేస్తుందో చూడాలి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మించారు.





## నాణ్యత ప్రమాణాలు లేక ప్రజల ప్రాణాలతో

# చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్లు

**కఠిన చర్యలు తప్పవు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట :** ప్రజలకు అనువుగా ఉండేందుకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో ఎంత శాతం క్లోరిన్ కలపాలో కూడా తెలియని షాప్ లోని వర్కర్లను షాప్ లలో ఉంచుతున్నారని, క్యాన్ లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి రోగాలను తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని ఆయన అన్నారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ కలుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో ప్రజలు ఎల్లప్పుడూ మిషన్ భగీరథ నీటిని కానీ, ప్లాంట్ లో కొన్న నీటిని కానీ కాచి చల్లార్చి తాగాలన్నారు. ప్రజలు తాగే ప్రతి నీటిని కాచి చల్లార్చాలని ఆయన విజ్ఞప్తి



చేశారు. తక్షణమే వాటర్ ప్లాంట్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని వారు చేసుకోవాలని, బి.ఎస్.ఐ. సర్టిపై ఉన్న క్లోరిన్ నే కలపాలన్నారు. తొందర్లోనే అన్ని షాపులు తనిఖీలు చేస్తామని, ప్రజలకు హాని కలిగించే వాటర్ ప్లాంట్ లను సీజ్ చేస్తామని, షాప్ లోని వర్కర్ లకు కానీ, యజమానులకు కానీ క్లోరిన్ ఎంత మేరకు కలపాలో తెలిసి ఉండాలన్నారు. అనంతరం గణేష్ హోల్ సేల్ షాపును తనిఖీ నిర్వహించారు. అందులో అమ్మే పలు వస్తువుల గడువు కాలం పరిశీలించి, బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడంపై ఫైన్ వేశారు. పట్టణంలో బ్యాన్ అయిన ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, ప్రజలు జమ్మికుంటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చి దిద్దడంలో సహకరించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు...

## జమ్మికుంటలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ, జయంతి వేడుకలు

**జమ్మికుంట :** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ, జయంతి సందర్భంగా జమ్మికుంటలో మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేశిని కోటి, సుంకరి రమేష్, .పొన్నగంటి మల్లయ్య, మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ, ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక రంగంలో మన దేశానికి విదేశీ పెట్టుబడులు లాంటి అనేకమైన సంస్కరణలు తీసుకవచ్చి దేశ అభివృద్ధి దేశ పురోగతిని చక్కదిద్దారని 21 సంవత్సరం ఉండబడిన ఓటు హక్కును 18 సంవత్సరాలకే కుదించారని. భారతదేశం కోసం అనేకమైన కార్యక్రమాలు నిర్వహించారని చివరికి దేశం కోసమే ప్రాణాలర్పించారన్నారు. అలాంటి గొప్ప కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం అని వారి మాతృమూర్తి స్వర్గీయ ఇందిరా గాంధీ, కూడా దేశం కోసం ప్రాణాలర్పించారన్నారు. 2004 ఁ 2009లో దేశ ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ,కి అవకాశం వచ్చిన పదవులు ముఖ్యం కాదు ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుండాలని ఒక ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్, ను రెండుసార్లు ప్రధానమంత్రిగా చేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారని మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ, కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించారని. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారన్నారు. ఇలాంటి కుటుంబం కోసం వారి ఆశయాలను వారి ఆశ సాధనల




కోసం మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ యువ నాయకులు సైనికులుగా పనిచేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూప, శ్రీహరి, శ్రీపతి నరేష్, దిడ్డి రాము, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు, సూర్య, .కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజ్, ముద్దమల్ల రవి, పంజాల అనిల్, ఎండి సలీంపాషా, పిడుగు భాగ్యలక్ష్మి, కుదాడి తిరుపతి, మర్రి రామ్ రెడ్డి, అశోక్, భాస్కర్,.ప్రవీణ్, .తిరుపతి, శ్రీనివాస్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు..

# స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు దేశానికే ఆదర్శం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద కుమార్...**

**జమ్మికుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్, ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ, 81 వ,జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ, సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ, ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు.సైన్స్ ని ప్రోత్సహించారు., టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారని,ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారని.ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ,పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారన్నారు.ఈ కార్యక్రమలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్,పెద్ది శివకుమార్, గొడుగు మానస, మిసా రాజయ్య, భోగం సాయిరాం, తోడేటి



కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల స్వామి, బైరెడ్డి కొండారెడ్డి, గడ్డి శ్రీనివాస్, మోతే మహేందర్, మంకు ఐలయ్య, గొట్టె రాజశేఖర్, తాడెం దిలీప్, దంసాని తిరుపతి,రావుల రాజబాబు, దార నరేష్, రేణిగుంట రవీందర్ రావుల మోహన్ రెడ్డి,ఉప్పుల మల్లారెడ్డి,ఉప్పుల శ్రీనివాసరెడ్డి, శాతాల మధు, మారేపల్లి వంశీ,జక్కు కుమారస్వామి, ఆకనపల్లి వెంకటేష్,గుండార కిరణ్, పైడిపల్లి దేవేందర్, ఎండి అజ్గర్ పాషా, దాసరి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## గోదావరి నది పరివాహక లోతట్టు వరద ముంపునకు
# గురి అయ్యే గిరిజన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికా బి. రాహుల్**

**భద్రాద్రి కొత్తగూడెం:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 43 అడుగులకు చేరుకున్నందున మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున ఎగవ కురుస్తున్న వర్షాలకు గోదావరి క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నందున, గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐ టి డి పి ఓ రాహుల్ అన్నారు. అత్యవసరమైతేతప్ప బయటికి రావద్దని సూచించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లు తున్నాయని అన్నారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదివే గిరిజన విద్యార్థినీ విద్యార్థులు పొంగుతున్న వాగులు, చెక్ డ్యాముల వద్దకు వెళ్లకుండా చూడాలని అన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు వరద



ముంపునకు గురి అయితే వెంటనే అధికారుల సూచనలు పాటించి పునరావాస కేంద్రాలకు వెళ్లాలని అన్నారు. అత్యవసరమైన విపత్కరమైన పరిస్థితులు ఏమైనా ఉంటే వెంటనే సంబంధిత కంట్రోల్ రూమ్ నంబర్లు భద్రాద్రి కొత్తగూడెంఏపాల్వంచ 08744-241950, (వాట్సాప్) 93929 19743, ఐటీడీఏ భద్రాచలం కంట్రోల్ రూమ్ నెంబర్ 799 5268 352, సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం 08743-2324444, (వాట్సాప్) 93479 10737 నంబర్లకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ :** ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా.. ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం రేవంత్ రెడ్డి శంకు స్థాపన చేశారు. శంకుస్థాపనకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని, 39 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నుంచి 62 శాతం ఆదాయం వస్తుందని తెలియజేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇబ్బందులు ఉండకూడదనే అన్ని సదుపాయాలతో ఆఫీసులు నిర్మిస్తున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి (2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకు)కి కి సంబంధించి లాటరీ పద్దతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎక్సైజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**పెద్దపల్లి :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సురేష్ గౌడ్, సయ్యద్ మసరత్, బొంకూరి అవినాష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అలాగే 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించారని, యువత రాజకీయంగా ఎదగాలని పంచాయతీ సంస్కరణ చేసి ఎంతో మేలు చేశారన్నారు. భారతదేశం హక్కుగా మీద నిలిచిందని అలాగే ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబమన్నారు. రానున్న రోజుల్లో రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకపోతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు నూగి ల్ల మల్లయ్య, భూత గడ్డ సంపత్, తూముల సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాగాల శ్రీకాంత్, నెత్తెట్ల కుమార్ యాదవ్, తాడూరి శ్రీమాన్, ఫణింద్ర భూపతి, తిర్రి శ్రీనివాస్ గౌడ్, నదీమ్, మానుపాటి రవి, కాజా, సాయి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ చోట చెప్పులు లైన్లో పెడితే మరోచోట ఆధార్ కార్డులు ఇంకో చోట పట్టాదార్ పాస్‌బుక్కులు ఉంచుతున్నారని.. ఎండలేదు, వాన లేదు, తెలంగాణలో ఏ మూలకు పోయినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయని తెలిపారు.కోడికూయక ముందే రైతన్న ఎరువుల దుకాణం ముందు క్యూ కడుతున్నాడని తెలిపారు. ఒక్క బస్తా కోసం పడిగాపులు గాస్తున్నాడని పేర్కొన్నారు. పదేళ్లలో ఎన్నడన్నా చూసినమా ఇంతటి దైన్యం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో మళ్లీ "ఆనాటి రోజులు" తెచ్చింది అసమర్థ రేవంత్ సర్కారు అని మండిపడ్డారు.ముందుచూపు కరువై, అన్నదాతను అరిగోసలు పెడుతోందని విమర్శించారు.

## కృష్ణమ్మ పరవళ్లతో కళకళలాడుతున్న నాగార్జన సాగర్

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా భారీ వర్షాల కారణంగా ఓవైపు ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నా.. మరోవైపు జలాశయాలు మాత్రం జలకళను సంతరించుకుంటున్నాయి. నాగార్జన సాగర్ కూడా నీటితో నిండిపోయింది. శ్రీశైలం జలాశయం నుంచి వచ్చిన నీటి ప్రవాహంతో నాగార్జున సాగర్‌కు భారీగా నీరు వచ్చి చేసింది. దీంతో సాగర్ కృష్ణమ్మ పరవళ్లతో కళకళలాడుతుంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు మొత్తం 26 గేట్లను దాదాపు 10 అడుగుల పైకి ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఇలా జరిగడం కూడా సాగర్ చరిత్రలో తొలిసారి కావడం విశేషం.గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రమాదం పెరుగుతుండటంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరిగిపోతుంది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ఇప్పటికే 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థ్యం 312,0450 టిఎంసిలు కాగా.. ప్రస్తుతం 274,8580 టిఎంసిలుగా ఉంది.

## కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి :** కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో



గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు